03ATP01.qxd:03ATP01.qxd 02/09/22 11:37 PM Page 1



# సిపిఎస్ రద్దు చేయకుంటే మిలిటెంట్‌ఉద్యమమే..

**- ఉపాధ్యాయులపై కేసులు ఎత్తివేయాలి - ఉద్యోగుల పోరాటానికి అండగా ఉంటాం - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

.వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎస్‌ను రద్దు చేసి పాత పద్దతిలోనే పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని సిపిఐ జిల్లాకార్యదర్శిజాఫర్ డిమాండ్ చేశారు. నగరంల ోనిరాజేంద్రప్రసాద్ కార్పోరేషన్ పాఠశాలలో సిపిఎస్ రద్దు అంశంపై గురువా రంరాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, ఎపిటిఎఫ్ ముఖ్య నాయకుల సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యా ప్తంగా ఉపాధ్యాయులు తమ న్యాయమైన కోర్కెలు, సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న ఛలో విజయవాడ మిలియన్ మార్చ్‌కు పిలు పునిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడికక్కడ వారిని నిర్బంధించి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన నిరంకుశత్వానికి టీచర్లు అరెస్టులే నిదర్శనమని విమర్శిం చారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడస్తున్నా ఇప్పటి వరకు ఉపాధ్యాయుల సమస్య లు పరిష్కారం కాలేదని 465 కోట్ల బకాయిలు సైతం విడుద ల కాలేదని దుయ్యబట్టారు. న్యాయంగా ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన మొత్తాన్ని వారి అభిప్రాయం లే కుండా కనీసం సమాచారం ఇ వ్వకుండా షేర్ మార్కెట్‌లో పె ట్టుకోవడం సీఎం దౌర్జన్యం పాలనకు పరాకాష్ట అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, కేశవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంఘం రాష్ట్ర నాయకులు రామాంజినేయులు, నగర నా య కులు రామకృష్ణ, శ్రీనివాసులు, దివాకర్ నాయుడు, తిరుపాల్ నాయక్, రాజ న్న, రమేష్, ఎపిటి ఎఫ్ నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు, సిపిఐ నాయకులు

## ఎస్కేయూలో జీవో నెంబర్ 31 నకల్లు ప్రతుల దగ్ధం

**- ఎఐఎస్ఎ నాయకులు**

ఎస్కేయూ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

గత 10, 12 సంవత్సరాల నుంచి విశ్వవిద్యాలయంలో సరైన విద్యార్హత, అనుభవం లేకన తమతమవుతున్నటువంటి కొంత మంది సహాయ ఆచార్య లను రెగ్యులర్ చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమార్గంలో గత కొన్ని రోజుల క్రిందట అక్రమ జీవోను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్కే యూ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోషియేషన్ దీనిని పూర్తిగా వ్యతిరే కిస్తూ జీవోకు సంబంధించిన పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సంద ర్భం గా రాష్ట్ర అధ్యక్షులు వేమన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం వచ్చిన ప్పటి నుంచి అనేక రకాలుగా విశ్వవిద్యాలయాల్లో అక్రమ వ్యక్తులకు మేలు చేస్తూ అక్రమ జీవోలను ఇస్తూ ముందుకెళ్తున్నటువంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ముఖ్యంగా ఎస్కేయూలో గత 12 సంవత్సరాల నుంచి పెండిం గ్‌లో ఉంది అక్రమాలు జరిగాయని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక విసి కాల్ చేయడం ఎస్కేయూలో చూడవచ్చు. కానీ ఇప్పుడున్న టువంటి ఎస్కే ఉన్నతాధికారులు వాటిని పట్టించుకోకుండా తప్పుడు డాక్యు మెంట్లు సృష్టిస్తూ తప్పుడు సమాచారాన్ని రాష్ట్రప్రభుత్వానికి సమర్పిస్తూ అక్రమ వ్యక్తులకు మేలు చేయాలనే ఉద్దేశాన్ని పెట్టుకుని ముందుకు పోవడం గమని ంచ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమా ర్ ఎస్‌కె అధ్యక్ష కార్యదర్శిలు మారెన్న, రాజునాయక్, నాయకులు తిరు మలేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



జీఓ నెంబర్ 31 నకల్లును దగ్ధం చేస్తున్న దృశ్యం

## భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని ఏజెంట్లు గురువారం నిరసన వ్యక్తం చేశారు. గురువారం వారు..భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ), భీమా వారోత్సవా లను బహిష్కరించి, ఎల్ఐసి మేనేజ్ మెంట్ జీవిత భీమా ఏజెంట్లపట్ల అవలంభిస్తున్న ఏజెంట్స్ వ్యతిరేక నిర్ణ యాలకు నిరసనగా ఆలిండియా జెఏసి పిలుపు మేరకు అనంతపురం బ్రాంచి-1లో పెద్ద ఎత్తున నిరసన వెలిబుచ్చారు. ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలు, పాలసీ దారులకు భోనస్ పెంచాలని, జిఎసటి తొలగించాలని, ఏజెంట్లకు ఇస్తున్న కమిషన్‌ను, గ్రాడ్యూటీని పెంచానలి, ఏజెంట్లందరికీ గ్రూపు మెడిక్లెయిమ్ పెంచాలని, డైరెక్ట్ ఏజెంట్లకు ఇన్సెంటివ్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నా అన ంతరం లియాఫి అనంతపురం బ్రాంచ్1 అధ్యక్షులు జి.కాటమయ్య అధ క్షతన సమావేవం నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి లియాఫి కడప డివిజన్ గౌరవ అధ్యక్షులు తిరుపతయ్య, డివిజన్ సెక్రెటరీ వెంకటేషులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గోనుగుంట్ల శ్రీనివాసులు, సుబ్బా రావు, వేణుగోపాల్, భాస్కర్, రమేష్, బ్యాంక్ శ్రీనివాసులు, నారా నాగేష్, మహబూబ్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న ఏజెంట్లు

## ఆకుతోటపల్లి పిఎస్ పరిధిలో వినాయక నిమజ్జనం

**- సాయంత్రం నాలుగులోగా నిమజ్జనం పూర్తి చేయాలి- సిఐ**

ఎస్కేయూ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఆకుతోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనం గురువారం జరగన ంది. కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆకుతోటపల్లి సిఐ మురళీరెడ్డి తెలిపారు. వినాయక విగ్రహాల నుమధ్యాహ్నామే ఎత్తి సాయంత్రం నాలుగులోగా నిమజ్జనం పూర్తి చేయాలని ఆదేశించారు. వినాయక మంటపాల దగ్గరికి తాగి వస్తే తాటతీస్తామన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే సహించమన్నారు. ప్రశాంతంగా వినాయక నిమజ్జనానికి సహకరించాల ని పేర్కొన్నారు. నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు చేసిన ప్రదేశంలోనే వినాయకుల నిమజ్జనం జరగాలన్నారు. ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న సిఐ మరళీధర్‌రెడ్డి

## డిప్యూటీ డిఇఓలు నియామకం



గుత్తి డిప్యూటీ డీఈఓ శంకర్‌ప్రసాద్



అనంతపురం డిప్యూటీ డీఈఓ పద్మప్రియ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం డిప్యూటీ డీఈఓగా హిందూపురం ప్రభుత్వ గర్ల్స్ స్కూల్ హెచ్‌ఎం పద్మప్రియ, ఎఫ్ఎసి బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే కర్నూలు జిల్లా సిరివేల్ ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం శంకర ప్రసాద్‌కి గుత్తి డిప్యూటీ డీఈఓ ఎఫ్ఎసి బాధ్యతలు అప్పగించారు. అలాగే గుంతకల్లు మండలం నాగసముద్రం హైస్కూల్ హెచ్ఎం ఆర్‌వి భాస్కర్‌రెడ్డిని కర్నూలు జిల్లా డోన్ డిప్యూటీ డీఈఓగా ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగించారు. అలాగే అనంతపుం ంజిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి-1గా పనిచేస్తున్న వరలక్ష్మిని అన్నమయ్య జిల్లా రాయచోటి డిప్యూటీ డీఈఓగా బదిలీ చేశారు. దీంతో ఈమె బుధవారం రిలీవ్ అయ్యారు.

## సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా నాగమోహన్‌కు పదోన్నతి

అనంతపురం,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

నగర పాలక సంస్థలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచే స్తున్న నాగమోహా న్‌కు సూపరిం టెండెంట్ ఇంజినీర్‌గా పదోన్నతి కల్పిస్తూ సంబంధిత శాఖ ఉన్న తధికారులు ఉత్తర్వులు జారీ చేశా రు. ఈయన గత మూడేళ్ళుగా నగర పాలక సంస్థలో ఈఈ గా పనిచేస్తూ ఇన్‌చార్జ్ సూపరిం టెండ్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయనకు పదోన్నతి రావడం పట్ల సంబంధిత శాఖ కింది స్థాయి అధికారులతోపాటు, పాలకవర్గం సభ్యులు అభినందనలు తెలియజేశారు.



సూపరిం టెండెంట్ ఇంజినీర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న నాగమోహన్

## ఎస్కేయూ నాన్ టీచింగ్‌ఎన్నికలు నిర్వహించండి

**- ఉద్యోగుల డిమాండ్**

ఎస్కేయూ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉదోగ్యగ సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ప్రస్తుత నాన్ టీచింగ్ కార్య వర్గం పదవీ కాలం ముగిసి రెండు నెలలు గడుస్తున్నా.. ఇంకా నోటిఫికేషన్ జారీ చేయ లేదని పేర్కొన్నారు. వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహిం చాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. కార్యవర్గం గడువు ముగిసిన వెంటనే నోటిఫికేషణ్ జారీ చేయాలని కావాలనే జాప్యం చేస్తున్నారని పలువురు ఉద్యోగులు డిమాండ్ చేశారు.



ఎస్కేయూనివర్సిటీ

## కాలయాపన వద్దు సిపిఎస్ రద్దు చేయాల్సిందే..

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాల్సిందేనని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల/ తాలూకా కేంద్రాల్లో నల్లబ్యాడ్జీలు, నల్ల వస్త్రాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేశారు. కార్యదర్శి సాయి శ్రీనివాస్, హెచ్.తిమ్మ న్నలు మాట్లాడుతూ.. సిపిఎస్ రద్దు గత ఏడేండ్లుగా ఉద్యమాలు చేస్తున్నా మని, ఇప్పటికే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కూడా నిరసన, ఆందోళన చేశామని, రద్దు అయ్యేంత వరకు మా పోరాటం ఆగద న్నారు. ఈ కార్యక్రవ ంలో జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్య దర్శి రమణారెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిచంద్రశేఖర్, రాష్ట్రకౌన్సిలర్ కృష్ణమోహన్, పిఎస్ జిల్లా కన్వీనర్ రవి సూరిబాబు, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ కిషోర్, రాఘవే ంద్ర, రామకృష్ణ, సురేష్, సుబ్బరాయుడు, ఓబులేసు, వెంకటేష్, రంగారెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న ఎస్‌టియు నాయకులు

## సివిల్ రైట్స్.. కార్యక్రమం

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గత నెల 31న సివిల్‌రైట్స్ డే కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఆయా ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొని రాజ్యాంగం ప్రసాదిం చిన చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు. స్థానికులతో ముఖాముఖి మాట్లాడి వారు ఎదురొ ్కంటున్న సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని, రాజ్యాంగం కల్పించిన చట్టాలు, పౌర హక్కులు గురించి తెలుసుకుని తదను గుణంగా జీవించాలని కోరారు. ప్రజలందరూ సమా నమేనని, ఎక్కడా వివక్ష లేకుండా ఒకర్నొకరిని గౌరవించుకుంటూ ప్రశాం తంగా జీవించాలని సూచించారు.



సివిల్‌రైట్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

# సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

**- ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండించిన యుటిఎఫ్ నేతలు**

గార్లదిన్నె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో యుటిఎఫ్ శాఖ తరుపున తహశీల్దారు ఉషారాణికి పలు సమస్యలతో కూడిన వినతిప త్రాన్ని అందజేశారు. ఈసంద ర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. 2004 సెప్టె ంబర్ 1 నుంచి అమలులోకి వచ్చిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయా లని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని గడిచిన కొన్ని సంవత్స రాలుగా మన రాష్ట్రంలో అనేక ఆందోళనలు, పోరాటాలు జరుగుతున్నా య న్నారు. సిపిఎస్ విధానం అమలు లోకి వచ్చిన సెప్టెంబర్ 1వ తేదిన సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు విద్రోహ దినంగా పరిగణిస్తున్నా మన్నారు. అనేక రూపాలలో తమ ఆందోళన, ఆవేదనను తెలియజేస్తున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, మండల నాయకులు శివరుద్రప్ప, వీరాచారి, తెలుగు ఉపాధ్యా యులు శివమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

## మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలుగా ఎర్రమశెట్టి చంద్రకళ

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షు రాలు ఎర్రమశెట్టి చంద్రకళని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. నన్ను నియమించిన బిజ ెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులుకి హృదయ పూ ర్వక కృతజ్ఞతలు తెలుపుతూ నరే ంద్రమోదీ ఈ దేశంలో చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు అయితేనేమి ఈ దేశ రక్షణ రైతాంగం పట్ల మహిళలకు రక్షణలో గానీ దేశ అభివృద్ధి పట్ల నిరంతరం కృషి చేస్తున్నారని, మేము కూడా వారి అడుగు జాడల్లో నడుస్తూ మా వంతుగా నా బాధ్యతలను సమాజం కోసం సమాజ సేవ కోసం నిరం తరం శ్రమిస్తానని తెలియజేశ్వారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లలిత్ కుమార్, జిల్లా ఓబిసి మోర్చ అధ్యక్షులు విరోజిరావు, శాంత కుమార్, గుత్తి రామా ంజినేయులు, అశోక్‌నగర్ మండల అధ్యక్షులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న ఎర్రమ శెట్టి చంద్రకళ

# ఏఆర్ కానిస్టేబుల్ ఫిర్యాదుపై విచారణ చేస్తున్నాం - డీఎస్పీ గంగయ్య వెల్లడి

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

.డిస్మిస్ అయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ ఫిర్యాదుపై విచారణ చేస్తున్నామని విచారణ అధికారి పలమనేరు డీఎస్పీ సి.ఎం.గంగయ్య పేర్కొన్నారు. గురువారం నగరంలోని పోలీసు గెస్ట్‌హౌస్‌లో సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...డిస్మిస్ అయిన కానిస్టేబుల్ ప్రకాష్ అనంతపురం టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఎస్పీతో పాటు ఏఎస్పీ, డీఎస్పీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యిం దన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కావడంతో అనంతపురం రేంజ్ డిఐజి తనను విచారణ అధికారిగా నియమించారన్నారు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, ఇతర వివరాలను స్టేషన్ నుంచి తెప్పించు కున్నామన్నారు. మరిన్ని వివరాలు కోసం అనంతపురం ఏఎస్పీకి లెటర్ రాయడం జరిగిం దన్నారు. ఈ కేసు విచారణలో భాగంగానే గురువారం మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం పోలీసు గెస్ట్ హౌస్‌కు రావాలని ఫిర్యాదు దారుడు అయిన ఏఆర్ కానిస్టేబుల్‌కు ఒక నోటీసు ఇచ్చామన్నారు. అతను ఇంటి వద్ద లేకపోవడంతో గోడకు అతికించామన్నారు. తాను ఫోన్ చేసినా, మిస్సెజ్ చేసినా ఎలాంటి స్పందన లేదన్నారు. అతను విచారణకు వస్తేను ఈ కేసు ముందుకు వెళ్తుందన్నారు. ఇందుకు సహకరించాలని కోరారు.

**ఏఆర్ కానిస్టేబుల్‌పై పది కేసులు నమోదు :ఏఎస్పీ నాగేంద్రుడు :** డిస్మిస్ అయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్‌పై పది కేసులు నమోదు అయ్యాయని అనంతపురం ఏఎస్పీ ఇ.నాగేంద్రుడు తెలిపారు. ఈ కానిస్టేబుల్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసు విచారణ అధికారిగా చిత్తూరు జిల్లా పలమనేరు డీఎస్పీని నియామిస్తూ డిఐజి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. విచారణ అధికారి అడిగిన సంబంధిత రికార్డులను పక్కాగా అందజేస్తున్నామన్నారు. ఏఆర్ కానిస్టేబుల్‌పై ఇప్పటి వరకు పది కేసులు నమోదు అయ్యాయని, పలు కేసుల్లో శిక్ష కూడా పడిందని, పలు మెమోలు ఇచ్చామని, మూడు సార్లు సస్పెన్షన్ అయ్యారని, 25-6-2008 లో ఒక సారి డిస్మిస్ అయ్యారని తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఇతనిపై వచ్చిన అభియోగాలు రుజువైనందుకు అండర్ రూల్ ఆఫ్-20ఏపిసిఎస్ (సిసిఅండ్ఏ) రూల్స్ 1991 ప్రకారం 24-8-2022న ఏఆర్ కానిస్టేబుల్‌ను సర్వీస్ నుండి డిస్మిసల్ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. విచారణ రిపోర్టులు అన్ని సక్రమంగా ఉన్నాయని, డిస్మిసల్ ఏఆర్ కానిస్టేబుల్ ఫిర్యాదులో వాస్తవం లేదన్నారు.

## ఈ-పంట నమోదుపై సమీక్షా సమావేశం

ఆత్మకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఈ పంట నమోదుపై సమీక్షా సమావేశం వ్యవసాయాది .కారులు ఏర్పాటుచేశారు. ఈ సమావేశ ంలో ఖరీఫ్‌లో సాగు చేసిన అన్నీ పంటలుకు ఈ-పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు చేసుకున్న రైతులు మాత్రమే ఆర్,బి,కె,ల ద్వారా పంట కొనుగోలుకు,ఏదైన పంట నష్టపోయిన నష్ట పరిహారంకు అర్హులుని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయా ధికారి పి,వెంకటేశ్వర ప్రసాద్ తెలియజేశారు. ఆత్మకూరు మండలంలో ఇప్పటి వరకు కేవలం 37 శాతం మాత్రమే ఈ-క్రాప్ బుకింగ్ జరిగిందని,త్వరగా ఈ-క్రాప్ బుకింగ్‌లో పురోగతి సాధిం చాలని,ఇందుకు సంబంధించిన ఆర్,బి, కె,ల వారిగా ఆర్‌బికె అసిస్టెంట్, విఆర్ ఓ,లతో చర్చించడం జరిగింది,పీఎం కిసాన్ ఈ-కెవైసి చేయించుటకు చివరి తేది 9వ,తేది వరకు పొడిం చారని,మండలంలో ఇప్పటి వరకు 1896 మంది రైతులు పీఎం కెవైసీ చేయించుకోలేదని తెలిపారు. ఈ కెవైసీ చేయని రైతులు గ్రామాల వారిగా ఆత్మకూరులో 257 మంది, బి,యాలేరులో 114,గోరిదిండ్లలో 481, మది గుబ్బలో 185,పి,యాలేరులో 407,సనపలో 243,తలుపూరులో 119, తోపుదుర్తిలో 106ల మంది రైతులు పీఎంకెవైసీ చేయించుకోలేదని, ఇందుకు సంబందించిన జాబితా స్థానిక ఆర్‌బికె అసిస్టెంట్ దగ్గర అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ నాగభూ షణ, ఏఈఓ సుజిత,హెచ్ఓ రత్నకుమార్,యంపిపి హేమలత ,వై ఎస్ యంపిపి నీలిమ, ఆత్మకూరు సర్ప ంచ్ వరలక్ష్మి ,ఏఎస్ఓ మమత, ఆర్ఐ నాగభూషణ,కన్వీనర్ బాలాపోతన్న, అతికిరెడ్డి, ఫణీరెడ్డి, వాసుదేవరెడ్డి, వ్యవ సాయ సహాయ కులు, విఆర్ఓలు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



ఈ పంట నమోదుపై అవగావాన సమావేశం

## పేదల బియ్యంను కాపాడలని నిరసన వ్యక్తంచేసిన తెదేపా నాయకులు - తెదేపా కన్వీనర్ శ్రీనివాసులు

ఆత్మకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

జాతీయ ఆహార భద్రత చట్టాన్ని అధికార వైసీపి తూట్లు పొడుస్తోందని తెదేపా నాయకులు గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యాక్రమాన్ని నిర్వహి ంచారు. కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన వ్యక్తంచేశారు.పలు డిమాండ్లతో తహశీల్దార్ నాగభూషణకు విన్నతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పీఎంజీకేవై కింద సబ్సీడీ బియ్యంతో పాటు,ఉచిత బియ్యంను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తోంద ని,రాష్ట్రప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ఉల్లగిస్తోందని అధికార వైసిపి పేదలకు అందజేయాల్సిన ఉచిత బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకొంటొందని ఎద్దేవా చేశారు.పేదల కడుపు కొడుతున్నారన్ని మండిపడ్డారు.ఎన్నికల్లో 9 రకాలవస్తువులు అందిస్తామని చెప్పి బియ్యం,అరకొరగా చెక్కర,కంది బ్యాళ్ళు మాత్రమే అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నారాయణ స్వామి,రాప్తాడు బీసీ సెల్ ఉఫాధ్యక్షుడు రాజారమేష్,తెదేపా నాయకులు గెంతి లింగన్న,వెంకటనారాయణ,పూల ఓబులపతి,కందుల ఓబులపతి, చెన్నమ్మ, లక్ష్మిదేవమ్మ,రవీంద్రరెడ్డి, బాబా,సందీప చౌదరి,రాందాసు ,బొమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.



ధర్నాచేస్తున్న తెదేపా నాయకులు

## వాడవాడల వినాయకుని విగ్రహాలు

పామిడి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

వినాయకచవితి పండుగను పురష్కరించుకుని బుధవారం పట్టణం, రూరల్ ప్రాంతాల్లోని వాడవాడల వినాయకుని విగ్రహాలను పెద్దఎత్తున నెలకొల్పటంతో వినాయకున్ని దర్శిం చు కునేందుకు బారులుతీరిన భక్తుల తాకిడి అధికమయ్యింది. వివిధ ప్రాం తాల్లో ఏర్పాటైన వినాయ కున్ని దర్శిం చుకుని పూజలను నిర్వహిస్తూ ప్రసాదా లను స్వీకరి స్తున్న భక్తులతో ఆయా ప్రాంతాలు సందడి సందడిగా కనిపించాయి. చిన్నపాటి వినాయకుని విగ్ర హాలను, పూజ సామాగ్రిని కొను గోలు చేయటానికి వచ్చిన ప్రజానికంతో పట్టణం కిటకిటలాడింది. రూరల్ గ్రామాలకు సైతం వినాయకుని విగ్రహాలు తరలి పోవటం గత ఏడాది నెలకొల్పిన విగ్రహాలకంటే ప్రస్తుతం అధికంగానే వినాయకుని విగ్రహాలు ఏరా ్పటైనట్లు సమాచారం. కుల, మతాలకు అతీతంగా వినాయకుని విగ్రహా లను నెలకొల్పిన భక్తులు ప్రత్యేక పూజలను చేపడుతూ వినాయకచవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిద రకాలుగా వినాయకుని విగ్ర హాలు తయారు కావటం, పలు వేశాదారణలతో ఏర్పాటైన వినాయకుని విగ్ర హాలు, ప్రత్యేక ప్రత్యేక ఆకర్శనగా నిలిచాయి.. పట్టణంలోని మంజూ థియేటర్ సమీపంలో డబ్బులతో ఏర్పాటైన వినాయకుని విగ్రహం ప్రత్యేక ఆకర్శనగా నిలువటం గమనార్హం. వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు పోలీ సుల అనుమతి తప్పనిసరంటూ జిల్లా ఎస్పీ పక్కీరప్ప ఇచ్చిన ఆదేశాలతో విగ్రహాల ఏర్పాటుపై నిర్వాహకులతో సిఐ ఈరన్న, ఎస్ఐ చాంద్‌బాషా, ఈఓఆర్‌డి శశికళ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తినా తామే బాద్యులమని వారితో ఒప్పంద పత్రాలను తీసుకోవటం గమనార్హం. వినాయకుని విగ్రహాలు ఏర్పాటైన ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.



ప్రత్యేక ఆకర్శనగా నిలిచిన డబ్బుల తో తయారు చేసిన వినాయకుడు

## నిమజ్జనంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగావాన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఆత్మకూరులో మండలంలో వినాయక నిమజ్జనం ఉన్నందున నిమజ్జనంలో తీసుకోవలసిన జాగ్ర ్తలును ఇటుకలపల్లి సిఐ మురళీధ ర్‌రెడ్డి,తహశీల్దార్ నాగభూ షణ తెలియపరి చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నిమజ్జనం జరిగే చోటకి చిన్న పిల్లలు, మద్యం తాగిన వారు,వృద్దులును దూరంగా ఉంచాలని, సూర్యస్తమయం లోపు నియజ్జనం పూర్తి చేయాలని,తాగిన వారికి విగ్రహలును యోసుకెళ్ళే వాహనాలును ఇవ్వ రాదనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో యంపిడిఓ శివశంకర్, ఈఓఆర్‌డి సత్యబాబు,ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.




నిమిజ్జనంపై అధికారులకు అవగావాన కల్పిస్తున్న సిఐ,తహశీల్దార్

## నేడు వైఎస్ఆర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన

**- వైసీపీ శ్రేణులు జయప్రదం చేయాలని పామిడి వీరా పిలుపు**

పామిడి, సెప్టెండబర్ 01 ప్రభాతవార్త

స్వర్గీయ వైఎస్ఆర్ వర్ధంతిని పురష్కరించుకుని ఈనెల 2వ తేది సాయంత్రం పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెష్ పార్టీ సాంస్కృతిక విభాగం ఆద్వర్యంలో ఆయన జీవిత చరిత్రపై నాటక ప్రదర్శనను నిర్వహిం చటం జరుగుతుందని అందువల్ల పార్టీ శ్రేణులంతా తరలి వచ్చి జయప్రదం చేయాలని గురువారం ఆపార్టీ జిల్లా నేత, ఏడిసిసిబి మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా వై.ఎస్ .రాజశేఖర్‌రెడ్డి తన హాయంలో రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తండ్రి ఆశయాలను పునికిపుచ్చుకున్న వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రాజన్న రాజ్యాన్ని మరిపించే విధంగా అభివృద్ధికి పాటు పడుతూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూ తనందిస్తూ రాష్ట్రాన్ని ఆదర్శ వంత ంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. వైఎస్ఆర్ కుటుంబానికి విద ేయులుగా జగన్మోహన్‌రెడ్డికి సన్నిహితంగా ఉంటున్న మా కుటుంబానికి ( నాకు నా తరువాత నా కుమా ్తెకు ఏడిసిసిబి చైర్మెన్ పదవిని కట్టబెట్టి పార్టీ పరంగా పదవులు కల్పించారు) వారు అండగా నిలిచి సముచిత స్థానాన్ని కల్పించారని అందుకు మేము జీవి తాంతం రుణపడి ఉంటామ న్నా రు. స్వర్గీయ వైఎస్ఆర్ జీవిత చరిత్ర, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెడు తున్న పథకాలు చేపడుతున్న అభివృద్ధిపై సాంస్కృతిక విభాగం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న నాటక ప్రదర్శనకు వైసీపీ శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని పామిడి వీరాంజనేయులు కోరారు.



పామిడి వీరంజనేయులు.

## మిడ్‌పెన్నార్ నుండి పెన్నానదికి నీరు విడుదల

**- ఉదృతంగా ప్రవహిస్తున్న పెన్నానది - పట్టణంలో రాకపోకలు బంద్.. బైపాస్ గుండా ఆర్టీసీ బస్సులు**

పామిడి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

మిడ్‌పెన్నార్ (పెనకచర్ల డ్యాం) నందు నీటి మట్టం పెరగ ్టం ద్వార పెన్నానదికి నీటిని విడుదల చేయటంతో నది ఉదృతంగా ప్రవహిస్తోంది. మం డల పరిదిలోని పెన్నాదని పరివాహక ప్రాంత గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలు నీట మునిగాయి. మిడ్‌పెన్నార్ నుండి నీటిని విడుదల చేస్తున్నారని అందువల్ల నదీ పరివాహ ప్రాంతానికి ఎవ్వరూ వెళ్ళవద్దని అధికారులు, పోలీసులు ఆయాగ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గత కొన్నేళ్ళ నుండి వర్షపాతం తక్కువగా నమోదు కావటం కారణంగా భూగర్భజలాలు అడుగంటిపోయి పెన్నానది ఎడారిగా మారటం ఇదే అదనుగా ఇసుకాసురలు అక్రమంగా ఇసుకను తరలిస్తుండటంతో ఎక్కడికక్కడ గుంతల మయమైంది. ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలతో ఇసుకాసులు తవ్విని గుంతల్లో నీరు నిండటం, కాలువలా నీరు ప్రవహిస్తున్న తరుణంలో ఒక్కసారిగా మిడ్‌పెన్నార్ నుండి 8 గేట్లు ఎత్తి నీరు వదలటం ద్వార పెన్నా నది పూర్తి స్థాయిలో ఉదృతంగా ప్రవహిస్తుండటం ఫలితంగా నదీ పరి వాహ క ప్రాంతంలో సాగు చేసిన పంటలు, ఇటీవల కాలంలో పుట్టగొ డుగుల్లా పుట్టకొచ్చిన ఆలయాలు సైతం ముంపుకు గురవ్వటం గమనార్హం. పామిడి -కల్లూరు మద్యనున్న కాజ్‌వేపై నీరు ప్రవహిస్తుంటం ఇప్పటికే దెబ్బ తిన్న కాజ్‌వే కూలిపోయే ప్రమాదముందన్న విషయాన్ని గుర్తించిన అధికా రులు, పోలీసులు కాజ్‌వేపై ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలను బైపాస్ గుండా దారి మళ్ళించారు. పిఏబిఆర్, తుంగభద్ర నుండి మిడ్‌పెన్నార్‌కు నీరు చేరుతుండటం ద్వార నీటి మట్టం పెరగటంతో రాత్రి 5 గేట్లు ఎత్తి పెన్నానదికి నీరు విడుదల చేసిన అధికారులు ఉదయం మరో 3 గేట్లు ఎత్తి నిటిని విడుదల చేసినట్లు తెలుస్తోంది.



ఉదృతంగా ప్రవహిస్తున్న పెన్నానది


## నిమజ్జనం చేసేందుకు వచ్చి తండ్రి మృతి, కూతురు గల్లంతు - ఇద్దరు క్షేమం.. ఒకరి కోసం గాలింపు

రాప్తాడు, సెప్టెంబర్ 1 ( ప్రభాతవార్త) రాప్తాడు

పండమేరు వాగు సమీపాన వినాయక నిమజ్జనానికి వచ్చి శ్రీరాములు 45 మృతి చెందాడు. కూతురు జయశ్రీ 14 మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వినాయక చవితి ఉదయం నుంచి సాయంత్రం భక్తి శ్రద్దలతో సాయినగర్‌కు చెందిన కుటుంబ సభ్యులు వినాయక విగ్రహాన్ని పూజించారు. అదే రోజు సాయ ంత్రం నిమ్జనం చేసేందుకు రాప్తాడు వద్దనున్న పండమేరు వంక వద్దకు వచ్చి నీటిలో దిగగా దివ్యశ్రీ కాలుజారి ప్రమాదశాత్తు నీటిలో పడిపోవడంతో ఒకరు మృతి చెందగా మరొరకు గల్లంతయ్యారు. ఇద్దరు ప్రాణా లతో బయటపడ్డారు. ఇటుకలపల్లి సిఐ ముం ్ళీధర్‌రెడ్డి, ఎస్ఐ భూమిరెడ్డి రాఘవరెడ్డి లు వెల్లడించిన వివరాలు ఇలా.. ఇంటోల ప్రతిష్టించిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు అనంతపురం సాయినగర్ మూడో క్రాస్‌కు చెందిన కుటుంబ సభ్యులు సోమవారం సాయంత్రం రాప్తాడు మండల కేంద్రం సమీపంలోని పండమేరు వద్దకు చేరుకున్నారు. అదే సందర్భంలో పండమేరు ప్రవహిస్తోంది. ఇది గమనించని వారు ప్రవహిస్తున్న నీటిలోకిదిగి వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు దిగారు. నిమజ్జనం పూర్తి కావడంతో పైకి వచ్చే క్రమంలో కాలుజారి వాగులోకి పడడం జరిగింది. నీటి ప్రవాహంలో ఇరుక్కుపోయి కొట్టుకుపోతున్నారు. అటుగా వెళ్లేవారు గమనించి మరి కొంద రికి సమాచా ్ం అందించగా రాప్తాడుకు చెందిన కొందరు యువ కులు నీటిలోకి దిగి గాలించగా నరేష్ బుక్క రాయస ముద్రం వెంకట ాపురం గ్రామానికి చెందిన ఈశ్వర్ (6) ప్రాణాలతో రక్షించారు. వృత్తి రీత్యా అంబు లెన్స్ డ్రైవర్‌గా పని చేస్తున్న శ్రీరాములు నీటిలోనే మరణించడంతో మృతదేహాన్ని బయటకు తీశారు. ఇక గల్లం తయిన కూతు రు జయశ్రీ కోసం అగ్ని మాపక సిబ్బంది, గజ ఈత గాళ్లు నీటిలో గాలింపు చర్యలు చేపట్టడంతో జయశ్రీ మృతదేహం లభ్యమైంది. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.



మృతి చెందిన శ్రీరాములు



కూతురు జయశ్రీ

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా R.SEKHAR, S/o C.VENKATA RAMUDU, H.No: 2/250, RAYALACHERUVU, YADIKI, ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

**SCHEDULE OF IMMOVABLE PROPERTY**

This Property : **SY NO: 268, Total : 0.2** cents

The property is situates in RAYALACHERUVU(V), YADIKI(M) with the following particulars.

**DOC NO : 62/1995**

East: Land of C.Chinna sanjeevarayudu, West: Land of A.M.Peddanna, North: 10 Link vide road South: Land of J.Meer Pasha

**RAMESWARA REDDY (Advocate), Ananthapur.**

# మెగా ఫ్యాన్స్‌కు థాంక్స్: వైష్ణవ్‌తేజ్



యంగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పైబాపినీడు.బి సమర్పణలో గిరీశాయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం రంగ రంగ వైభవంగా... ప్రముఖ సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు.. కేతికశర్మ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం ఈనెల 2న విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు..కార్యక్రమంలో సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, వరుణ్‌తేజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైష్ణవ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మకు, ఇక్కడకు వచ్చిన మెగా ఫ్యాన్స్‌కు అందరికీ థాంక్స్ అన్నారు. మా ఇద్దరు అన్నయ్యలకు థాంక్స్ అంటూ పేర్కొన్నారు.. మా దర్శకుడు గిరి గారికి ఎన్ని సార్లు ఛేంజస్ చెప్పినా కూడ చేశారన్నారు. మిమ్మల్ని బాగా ఇబ్బంది పెట్టాను సారీ అన్నారు. నటనలో నాకు ఎంతో సాయం చేశారు అని అన్నారు. గిరి డైరెక్షన్ టీం నాకు ఎంతో సాయంగా నిలిచిందన్నారు. ఉప్పెన తర్వాత డిఎస్పీగారు మళ్లీ ఈసినిమాకు సంగీతం అందించటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు గిరీశాయ, హీరోయిన్‌కేతిక శర్మ, తదితరులు మాట్లాడారు.

# 'ప్రాజెక్టు కే..' క్రేజీ హింట్



హీరో ప్రభాస్, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొనే జంటగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం ప్రాజెక్టు కె.. ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ పాన్ఇండియా నుంచి పాన్ వరల్డ్‌మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం విషయంలో నిర్మాత చూపుతున్న ఆసక్తి ఆశ్చర్యపరుస్తోందని అంటున్నారు. సినిమాకు సంబంధించి ఏ చిన్న విజువల్‌బయటకు రాకున్నా,, కచ్చితంగా ప్రపంచ స్థాయిలో ఈసినిమా ప్రభావం చూపు తుందని అంటున్నారు. ఒక సైన్స్‌ఫిక్షన్ కం ఫాంటసీ డ్రామాగా ప్లాన్ చేస్తున్నారు.. ఈసినిమాలో ఇండియ న్ హిస్టరీకి సంబంధించి కూడ కథ ఉంటుందని తెలిసింది. వినాయక చవితి సందర్భంగా చేసిన పోస్టులో ఒకపుడు భారతానికి సాయం చేసావు ..ఈసారి మా భారతానికి కూడ ఆశీర్వాదం కావాలని పోస్ట్ చేశారు..దీంతో సినిమా స్టోరీ లైన్‌పై అందరికీ ఓ హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది.. ఈ ప్రాజెక్టుకే లో..కే అంటే కర్ణ అని కూడ టాక్ విన్పిస్తోంది.. పూర్తి అధికారిక సమాచారం కోసం వెయిట్ చేయాల్సిందే మరి.

# 'మంచు' హీరోకు గాయాలు




మంచు కుటుంబం యంగ్ హీరో, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తాజాగా పలు చిత్రాల్లో నటిస్తున్నారు. ఈచిత్రాల్లో సూర్యతో చేస్తున్న సాలిడ్ ఎంటర్‌టైనర్ జిన్నా. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. కాగా తాజాగా విష్ణు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ సినిమా షూట్‌లో గాయపడినట్టు ఒక షాకింగ్ పిక్‌ను షేర్‌చేశారు. డాన్స్ సెషన్‌లో ఉన్నపుడు ఈ గాయం అయినట్టు తెలిపారు. అయితే దీన్ని కూడ ఎంజాయ్ చేస్తున్నట్టు తెలిపారు. రెండు వారాలు విశ్రాంతి తీసుకోనున్నారని తెలిసింది.

# యుఎస్‌లో మరో రేర్ ఫీట్



హీరో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన తాజా చిత్రం కార్తికేయ2. ఈచిత్రంలో అనుపరమా పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రానికి చందు మొండేటి దర్శకత్వం వహించారు.. అడ్వెంచరస్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కి ప్రేక్షకుల ఆదరణ చూరగొంటోంది.. ఈచిత్రాన్ని హిందీ సహా తెలుగు రాష్ట్రాలతోపాటు యుఎస్‌లో కూడ మంచి స్పందన వస్తోంది.. ఇదిలా ఉంటే యుఎస్ బాక్సాఫీసు వద్ద మొదటి రెండు వారాల్లో కూడ అత్యధిక వసూళ్ల నమోదు చేసుకున్న సినిమా నిలిచింది. విడుదలై నాలుగోవారంలోకి వచ్చినా కూడ 90కి పైగా లొకేషన్స్‌లో కంటిన్యూ కావటం ఒక ఇండియన్ సినిమాగా మొదటిసారిగా, అలాగే హిందీలో అయితే మరిన్ని స్క్రీన్స్ దక్కుతుండటం విశేషం.. 1.5 మిలియన్ డాలర్ మార్క్ దిశగా ఈచిత్రం దూసుకుపోతోంది.. ఈ నేపథ్యంలో హీరో నిఖిల్ తన ఆనందం వ్యక్తం చేస్తూ ట్వీట్ పోస్ట్‌చేశారు.



# దూసుకొస్తుంది వీరమల్లు విజయరథం...

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, సృజనాత్మక దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రూపొంది స్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'.. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సూర్యా ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎఎం రత్నం సమర్పణలో నిర్మాత దయాకర్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. కాగా సెప్టెంబర్ 2వ తేదీ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రం ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. ఈ ప్రచార చిత్రంలో స్వాగతిస్తుంది సమరపథం.. దూసుకొస్తుం ది.. వీరమల్లు విజయరథం.. అన్నట్టుగా కన్పిస్తున్నారు పవన్‌కల్యాణ్.. కాగా ఈనెల2వ తేదీ సాయంత్రం 5.45 గంటలకు పవర్ గ్లాన్స్ పేరుతో ఓ పవర్‌ఫుల్ వీడియోను విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించటంతో అభిమానుల ఆనంద సంబరాలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి.. వారి ఆనందాన్ని మరింత ఉచ్ఛస్థితికి వెళ్లేలా .. ఆ వీడియో ఉండబో తోందని తెలుస్తోంది.. 17వ శతాబ్దం నాటి మొఘలాయిలు, కుతుబ్‌షాల శకం నేపథ్యంలో జరిగే కథతో , అత్యద్భుతమైన విజువల్ ఫీస్ట్‌గా ఈ హరిహరవీరమల్లు సినిమా రూపొందు తోంది.. ఇది ఒక లెజండరీ బందిపోటు వీరోచిత గాథ... ఇది భారతీయ సినిమాలో ఇప్పటిదాకా చెప్పని కథ.. కచ్చితంగా ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక మరపురాని అనుభవాన్ని ఇస్తుంది.. ఏ విషయంలోనూ రాజీపడని ఉన్నతస్థాయి నిర్మాణ విలువలతో భారీ వ్యయంతో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలో నూతన షెడ్యూల్ ప్రారంభం అవుతుందని నిర్మాత ఎ.దయాకర్‌రావు తెలిపారు.. అంతర్జాతీయస్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా హరిహర వీరమల్లు చిత్ర రూపుదిద్దుకుంటోంది.. ఎంఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు..

# 'బుట్టబొమ్మ' రిలీజ్ డేట్



వరుస చిత్రాల నిర్మాణంలోనే కాకుండా, వైవిధ్యమైన చిత్రాల నిర్మాణ సంస్థగా బాలీవుడ్‌లో ప్రఖ్యాతిగాంచిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం బుట్టబొమ్మ. అనిక సురేంద్రన్, అర్జున్ దాస్, సూర్య వశిష్ఠ నాయిక, నాయికలుగా నటిసున్నారు.. వినాయక చవివి సందర్భంగా టైటిల్ ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. నాగవంశీఎస్, సాయిసౌజన్య ఈచిత్రానికి నిర్మాతలు.. శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విడుదలైన ప్రచార చిత్రంలో నాయిక అనిక సురేంద్రన్ బుట్ట బొమ్మగా ఎంతో అందంగా ఒదిగిపోయిన వైనం చూడముచ్చటగా ఉంది.. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమన్నారు. సహజంగా ఉంటుందన్నారు. ప్రేమలోని పలు సున్నితమైన పార్శ్వాలను స్పృశిస్తూ చిత్ర కథ ఉంటుందన్నారు సెప్టెంబర్‌లో జరిగే షూటింగ్‌తో చిత్ర నిర్మాణం పూర్తవుతుందన్నారు. నవంబర్‌లో ఈచిత్రం విడుదల అవుతుందని, మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

# 'నేచర్' నుంచి సాంగ్ రిలీజ్

ప్రకృతిని ఇష్టపడే కుర్రాడు ప్రేమలో పడితే ఎలా ఉంటుంది. ఆ ప్రేమ వల్ల తన ఎన్నికష్టాలు పడ్డాడు.. చివరకు ప్రేమించిన అమ్మాయిని ఎలా దక్కించుకున్నాడు.. అనేదే నేచర్. చిత్ర కథాంశం.. శ్రీ సప్తమ్ క్రియేటివ్ ప్రొడక్షన్స్ పతాకంపై కృష్ణ, ముస్కాన్ రాజేందర్ జంటగా అశ్విన్ కామరాజు కొప్పల దర్శకత్వంలో పి.యశోదమ్మ, టి.చేతన్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. వినాయకచవితి సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈచిత్రం నుంచి నిన్నేచూడందే.. అనే లిరికల్



సాంగ్‌న విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు ఆలీ, నటుడు కృష్ణుడు, దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాథ్, కమెడియన్ గౌతమ్ రాజు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఆలీ మాట్లాడుతూ టైటిల్ చాలా వెరైటీగా ఉందన్నారు.. హీరోహీరోయిన్లుగా సాంగ్‌లో చాలా బాగా నటించారని అభినందించారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. కథా రచయితలు సుధాకర్ తుపాలకు, రవి చల్ల, చిత్ర దర్శకుడు అశ్విన్ రాజు, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజా, హీరో కృష్ణ, హీరోయిన్ ముస్కాన్‌రాజేందర్ మాట్లాడారు.

# వైజాగ్ నుంచి 'అల్లూరి' యాత్ర



హీరో శ్రీవిష్ణు నటిస్తునన పోలీసు ఆఫీసర్ ఫిక్ష్ బయోపిక్ అల్లూరి.. ప్రదీప్ వర్మ దర్శకత్వంలో లక్కీమీడియా బ్యానర్‌పై బెక్కెం వేణుగోపాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బెక్కెం బబిత సమర్పిస్తున్నారు. ఇందులో శ్రీవిష్ణు నిజాయితీగల పోలీస్ అధికారి అల్లూరి సీతారామరాజుగా కన్పించనున్నారు.. సెప్టెంబర్ 23న ఈచిత్రం విడుదలకాబోతోంది.. కాగా ఈనెల 3న నుంచి అల్లూరి టీం యాత్ర ప్రారంభించనున్నట్టు నిర్మాత తెలిపారు. సంస్థ స్థాపించి 15ఏళ్లు అయ్యిందని, అందరి సహకారంతో విజయాలు సాధిస్తూ వస్తున్నామని తెలిపారు. ఫ్యామిలీ చిత్రాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అల్లూరి చిత్రం షూటింగ్ పూర్తయిందని, సెప్టెంబర్ 23న విడుదల చేయనున్నట్టు తెలిపారు. అలాగే ఈనెల 3వ తేదీ నుంచి యూనిట్‌యాత్ర సాగుతుందన్నారు. తొలిరోజు వైజాగ్‌లో అల్లూరి సమాధి వద్దనుంచి యూనిట్ అంతా కలిసి యాత్రను ప్రారంభిస్తారని అన్నారు.. శ్రీవిష్ణు కెరీర్‌లో ఇది బెస్ట్‌మూవీ అవుతుందన్నారు.

# 'తమ్ముడు'కు 'అన్నయ్య' బర్త్‌డే విషెస్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈనెల 2వ తేదీన తన పుట్టిన రోజును జరుపుకోనున్నారు.. ఇదిలా ఉండగా ఇప్పటికే సోషల్‌మీడియా, ఆఫ్‌లైన్‌లో కూడ భారీఎత్తున హంగామా నడుస్తోంది. అంతేకాదు పవన్ నటించినపలు సినిమాలుకూడ రికార్డుస్థాయిలో షోలు కూడ ప్లాన్ చేస్తున్నారు. కాగా మెగాస్టార్ చిరంజీవి ఇపుడు తమ్ముడు పవన్‌కల్యాణ్‌కు ముందుగానే బర్త్‌డే విషెస్ తెలిపారు. తాజాగా ఆయన ఫస్ట్‌డే ఫస్ట్‌షో సినిమా ప్రీరిలీజ్ వేడుకకు కూడ హాజరయ్యారు. ఈసందర్భంగా పవన్‌కు బర్త్‌డేరోజునే ఈసినిమా రిలీజ్ అవుతుందని గుర్తుచేస్తూ పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. మెగాస్టార్ ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పటం వైరల్ అయ్యింది.

# కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు థియేటర్లకు వస్తారు: చిరంజీవి

పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న కొత్త చిత్రం 'ఫస్ట్‌డే ఫస్ట్‌షో'.. యూత్‌ఫుల్ కామెడీ, ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది..అనుదీప్ కెవి ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత బషు జంటగా నటిస్తున్నారు.. ఏడిది శ్రీరామ్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.



కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏడిద నాగేశ్వరరావు గారి ఆశీస్సులు మనందరిపై ఉంటాయన్నారు.. వారితో కుటుంబపరమైన అనుబంధం ఉందన్నారు. సినిమా అనేది గొప్ప పరిశ్రమ అన్నారు..ప్రతిభ ఉండి కష్టపడితే ప్రతిఒక్కరినీ అక్కున చేర్చుకునే పరిశ్రమ ఇది అన్నారు..పరిశ్రమలో ఉన్నందుకు నా జన్మసార్థకమైందని భావిస్తానని అన్నారు. ఈ పరిశ్రమలో బాగమవ్వటం ఆ భగవంతుడు నాకు ఇచ్చిన వరం అన్నారు.. కష్టపడి పనిచేస్తూ ఒక దీక్ష పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ ఇక్కడ సక్సెస్ అవుతారని అన్నారు.. కొత్తవారిని ప్రోత్సహించటానికి నేను ఎపుడూ ముందుటాను అన్నారు. కొత్తవారిని ప్రోత్సహించటం తనకు ఎనలేని ఎనర్జీ ఇస్తుందన్నారు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని అన్నారు. మంచి కథలు, కంటెంట్‌పై దృష్టి పెట్టాల్సిన బాధ్యత దర్శకులపై ఉందనాన్రు. కార్యక్రమంలో అనుదీప్, శ్రీకాంత్, సంచిత , శ్రీజ, ఏడిద శ్రీరామ్, రథన్, లక్ష్మీనారాయణ, వంశీధర్‌గౌడన, శ్రీకాంత్, ఆలీ పలువురు మాట్లాడారు.

# గ్రేట్‌గా ఫీల్ అవుతున్నా:



**కోవి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్‌పతాకంపై యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, సంజన ఆనంద్, సిద్ధార్థ్ మీనన్, ఎస్వీకృష్ణారెడ్డి, బాబా బాస్కర్ సోను ఠాగూర్,భరత్ నటీనటులుగా శ్రీధర్ గాదె దర్శకత్వంలో రాబోతున్నచిత్రం నేను మీకు బాగా కావాల్సిన వాడిని.. కోడి దివ్య దీప్తి నిర్మిస్తున్నారు. ఈనెల 9న ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ సోను ఠాగూర్ మీడియాతో మాట్లాడింది. వివరాలు ఆమె మాటల్లోనే..**

చిన్నప్పటి నుంచి నాకు సినిమా అంటే ఎంతో ఇంట్రెస్ట్.. ఆ తర్వాత నేను మోడల్‌గా కెరీర్ ప్రారంభించా.. మోడలింగ్ చేస్తున్న సమయంలోనే జోరుగా హుషారుగా సిఇమాలో ఒక మంచి సాంగ్ చేసే అవకాశం వచ్చింది.. అందులో పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. మొదట మంచి బ్యానర్‌గానీ, లేక మంచి కాస్ట్‌గానీ, మంచి స్క్రిప్టు ఉండే సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది.. అనుకున్నట్టే ఎన్నో హిట్స్ ఇచ్చిన దర్శకుడు కోడి రామకృష్ణగారి బ్యానర్‌లో అందులో తన కూతురు కోడి దివ్య దీప్తి నిర్మాతగా చేస్తున్న సినిమాలో హీరో కిరణ్‌తో యాక్ట్ చేయాలి అనగానే చాలా సంతోషం వేసింది.. మోడల్‌గా ఎక్స్‌పీరియన్స్ ఉండటం వలన సినిమాలో నటించటం చాలా ఈజీగా అయింది.. ఇందులో డ్యాన్స్‌కు ఎక్కువ స్కోప్ ఉండటంతో ఈసినిమాలో లాయర్ పాప సాంగ్ చేశాను. ఈపాటకు మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాలకు నాకు రన్‌టైమ్ తక్కువ ఉన్నా ఫుల్ ఫన్ ఉంటుంది. బాబా భాస్కర్‌తో నాకు సీన్స్ ఉన్నా తనతో వర్క్ చేయటం చాలా హ్యాపీగా ఉంది. తను ఆన్‌స్క్రీన్‌పై ఎలా ఉంటాడో. ఆఫ్ స్క్రీన్‌లో కూడ అలాగే ఉంటాడు.. చిత్ర దర్శకుడు శ్రీధర్‌గారు ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశారు..తనతో వర్క్‌చేయటం చాలా సంతోషంగా ఉంది.. నిర్మాతదీప్తిగారు మమ్మల్ని బాగా చూసుకున్నారు. కోస్టార్ కిరణ్ చాలా కూల్ పర్సన్ తనతో కలిసి డ్యాన్స్ చేయటం హ్యాపీగా ఉంది.. మెలోడీ బ్రహ్మ మణిశర్మగారి పాటలు ఈసినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.. ఈనెల 9న వస్తున్న ఈచిత్రాన్ని అందరూ ఆశీర్వదించి హిట్ చేయాలని కోరుకుంటున్నా.

# సైబర్ క్రైమ్ థ్రిల్లర్ 'ఓటిపి'



జెఆర్ పిక్చర్స్, మిధున ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నందిత శ్వేత, రామ్ జంటగా సూర్యతేజ్, డిజె టిల్లు ఫేం లడ్డు, సోనాక్షి వర్మ, సదన్ నటీనటులుగా రూపొందుతున్న చిత్రం ఓటిపి.. కల్యాణ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్.గురుప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. సైబర్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోఘనంగా జరిగాయి.. స్టార్ కమెడియన్ ఆలీ ముఖ్యఅతిథిగా పాల్గొని స్క్రిప్టును అందించారు. ఇండియన్‌ఐడిల్ విన్నర్ శ్రీరామచంద్ర చిత్ర హీరోహీరోయిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్‌న ఇచ్చారు.. చిత్ర నిర్మాత కూతురు బేబీ జీవాన్సీ రెడ్డి కెమెరా స్విచ్చాన్‌చేశారు..

# 'ఆకాశ వీధుల్లో' ప్రీరిలీజ్ వేడుక



గౌతమ్‌కృష్ణ, పూజిత పొన్నాడ జంటగా జికె ఫిలిం ఫ్యాక్టరీ మనోజ్ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్లపై గౌతమ్‌కృష్ణను దర్శకుడిగా తెరకెక్కిన చిత్రం ఆకాశ వీధుల్లో.. మనోజ్ డి.జె, డాక్టర్ మణికంఠ చిత్రాన్ని నిర్మించారు.. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, నిర్మాత సతీష్, గోపి ఆచంట, రామసత్యనారాయణ , ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్, దర్శకుడు నరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.. గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, పక్కా యూత్‌ఫుల్ డ్రామా మూవీ అన్నారు. కేవలం యువత కోసం తీసిన సినిమా అన్నారు యూత్ ఈచిత్రానికి కనెక్ట్ అవుతుందన్నారు.ఈసినిమాపై చాలా నమ్మకం ఉందన్నారు. నిజజీవితం నుంచి పుట్టిన కథ అన్నారు.. లైఫ్‌లో కోల్పోయిన ఆనందాన్ని ఈసినిమా కచ్చితంగా మీకు తిరిగి ఇస్తుందని నమ్ముతున్నానని అన్నారు..